జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 2 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7



# ఆపరేషన్ ముస్కాన్ -XII విజయవంతం

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం పోలీసు కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్–XII' విజయవంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ మొత్తం 122 మంది చిన్నారులను రక్షించారన్నారు. 110మంది బాలురు, 12 మంది బాలికలు ఉన్నారన్నారు.ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 69 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా ఇతర రాష్ట్రాలకు చెందిన 53 మంది చిన్నారులను గుర్తించారని వెల్లడించారు. ఆపరేషన్‌లో భాగంగా ఖమ్మం పోలీసులు, కార్మిక శాఖ,డీసీపీయూ, సీడ బ్ల్యూసీ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారని, పరిశ్రమలు, కంపెనీలు దుకాణాలు,హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారన్నారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న

మిగతా 2 లో...

# ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి
- పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని చెరువులు,సరస్సులు, నదీ తీర ప్రాంతాలు సహా ప్రకృతి సిద్ధమైన నీటి వనరులను ప్రజలను ఆకర్షించే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు పలు

మిగతా 2 లో...

- ◆ ప్రధాన రహదారిని ఆక్రమించిన వాణిజ్య నిర్మాణాలు – ప్రజల ప్రాణాలతో చెలగాటమా?
- ◆ కాలువలపై ఫ్లోరింగ్.. నీటి ప్రవాహానికి అడ్డుకట్ట.. హామీలకే పరిమితమైన చర్యలు

3 లో..



# డ్రైనేజీలపై దుకాణాలు ఆర్అండ్‌బీ మౌనమా..?

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రైనేజీ కాలువలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నిర్మించిన కాలువలపై కొందరు దుకాణ యజమానులు శాశ్వత ఫ్లోరింగ్ వేసి, ఇనుప రేకులు, స్లాబ్‌లతో పూర్తిగా మూసివేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని వర్షం పడితే నీరు నిలిచిపోతోందని చెబుతున్నారు.

● పాలేరు, ప్రజాజ్యోతి

# సదరం–యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా చర్యలు
- సదరం–యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం– యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని

మిగతా 2 లో...

# మత్తు పదార్థాల రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి డా.డి రామారావు



**ఖమ్మం ప్రతినిధి ఆగస్ట్:01(ప్రజా జ్యోతి)** మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖాధికారి పిలుపునిచ్చారు. వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో సిబ్బందిచే వికసిత భారత్ కోసం మత్తు పదార్థాలు లేని యువత కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ రామారావు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలు, సమాజం మరియు దేశాభివృద్ధిపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం

మిగతా 2 లో...

## మత్తు పదార్థాల రహిత భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



(మొదటి పేజీ తరువాయి...)

చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, కాలేయ వ్యాధులు, మానసిక సమస్యలు వంటి అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం దృష్టి పెట్టాలని, పాఠశాలలు, కళాశాలలు, గ్రామస్థాయి సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మత్తు పదార్థాలకు 'నో' చెప్పండి – ఆరోగ్యకరమైన జీవితానికి 'యెస్' చెప్పండి" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. మత్తు పదార్థాల రహిత భారత నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, యువత దేశ భవిష్యత్తు అని, వారి ఆరోగ్యం మరియు భవిష్యత్తును కాపాడేందుకు సమాజంలోని ప్రతి వర్గం కలిసి పనిచేయాలని జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ ప్రవీణ అడిషనల్ డిఎమ్ అండ్ హెచ్ ఓ, ఎల్ వేణుగోపాల్ రెడ్డి పి ఓ ఎం హెచ్ ఎన్, డాక్టర్ ఏ అరుణాదేవి పి ఓ ఎన్ పి ఎన్ సి డి, డాక్టర్ ఐ మోత్యా పి ఓ ఐ డి ఎస్ పి, డెమో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ డెమో వెంకటేశ్వరరాజు, డిపిహెచ్ఎన్ఓ శేషు పద్మ, ఆఫీస్ సూపర్డెంట్ రవికుమార్, ఉపేందర్, ఎస్ఓ వీరన్న డి డి ఎం నాగరాజు బిఎస్ఓ వేణుమాధవ్ డిడిఎం కృష్ణమోహన్, డిపిఎమ్ఓ కృష్ణమూర్తి, హెచ్ ఈ ఓ పుల్లయ్య సత్యనారాయణ, హెల్త్ఎడ్యుకేటర్స్ ఖాదర్ బి గీత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఖమ్మం జిల్లాను అత్యుత్తమ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజీ తరువాయి...)

సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని చెరువులు, నీటి వనరుల వద్ద ప్రతిపాదించిన పర్యాటక అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, అందుబాటులో ఉన్న భూమి, వివిధ ప్రాజెక్టుల పురోగతిని కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలకోట, చింతకాని, ముత్తారం, చిరుమర్రి, బయ్యారం, మాటూరు లేక్, వైరా, పాలేరు రిజర్వాయర్, మధిర రివర్ ఫ్రంట్, ఇనియాద్రమ్మ, జమలాపురం, మామనురు లేక్, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం నీటి వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన పర్యాటక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడబోమని పేర్కొన్నారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులు ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో అనూజ్ అగర్వాల్, టూరిజం ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, టీజీటిడీసీ, సీపీఎస్ఏ ప్రతినిధులు ఎన్.రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, స్మిత, హరికృష్ణ, ఎన్ఎస్ఎస్ సలావుద్దీన్, ఐ–క్యాడ్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సదరం–యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం–యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. సదరం–యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పని తీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు



సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం– యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం–యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్ర స్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు.

జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం–యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్ -XII విజయవంతం

(మొదటి పేజీ తరువాయి...)

పిల్లలను, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారని తెలిపారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారని అన్నారు. 53 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా 103 మంది పిల్లలను, కుటుంబ సభ్యులందరికీ అప్పగించడం జరుగుతుందని, 19 మంది పిల్లలను బాలల సంరక్షణ గృహంలో ఉంచడం జరిగిందన్నారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టినట్లు తెలిపారు. చిన్నారుల భద్రతే లక్ష్యంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# వేంసూరులో వి.బి.జి.రామ్ జీ ఉద్యోగుల నిరసన

- **ఉపాధి హామీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి**

**వేంసూరు, ఆ గ స్టు0 1 ప్రజాజ్యోతి**

వి.బి.జి.రామ్ జీ చట్టంలో ఏళ్ళతరబడి నుండి పని చేస్తున్న ఏపిఓ లకు, టెక్నికల్ అసిస్టెంట్స్ కు, కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంట్ అసిస్టెంట్ లకు, ఈసీ ల కు , స్వీపర్స్ కు సేర్ఫ్ ఉద్యోగులకు ఇచ్చిన మాదిరిగానే పే స్కేల్ అమలు చేయండి రేవంత్ రెడ్డి సారు అంటూ రెండు రోజులుగా జెఏసి ఆధ్వర్యంలో విధులకు హాజరు అవుతునే ఆందోళనలు చేస్తున్నారు. శనివారం ఆందోళనలో భాగంగా సిస్టమ్స్ షట్ డౌన్ చేసి ఆన్లైన్ పనులకు స్వస్థి పలికారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ పాల్గొని న్యాయ



పోరాటం చేస్తున్న వి బి జి రామ్ జీ ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మల్లూరు మాట్లాడుతూ ఉపాధిహామీ లో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి జాతి పిత మహాత్మగాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగించి గాంధీ ను హత్య చేసిన గాడ్సే పేరు పెట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో వివిధ రూపాలలో ఆందోళన చేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగుల గోడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉపాధి హామీ నిర్వహణకు 60 శాతం నిధులు మంజూరు చేసే కేంద్ర ప్రభుత్వంతో కార్మికుల, ఉద్యోగులపై ప్రేమ ఉంటే తక్షణమే కిషన్ రెడ్డి చొరవ చేసి కేంద్రంతో మాట్లాడి న్యాయం చేయాలన్నారు. సమాజం ఉన్నంత కాలం ఉండే సేవా రంగాలలో రెగ్యులర్ పద్ధతిలోనే ఉద్యోగుల రిక్రూట్ మెంట్ చేయాలని చట్టాలు చెబుతున్న అవేమీ మాకు సంబంధం లేదు అన్నట్టుగా పాలకులు ఉపాధిహామీ చట్టంలో ఏళ్ళతరబడి నుండి పని చేస్తున్న ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం సరికాదని వెంటనే రెగ్యులర్ చేయాలని అన్నారు. మరో వైపు చుస్తే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మానిఫోస్ట్‌లో పెట్టిన రెగ్యులర్ హామీ, ఇంద్రవెల్లి సభలో 2024 లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రకటించిన పే స్కేల్ అమలు మరిచారా అని ఆయన ప్రశ్నించారు. అనంతరం సామాజిక ఉద్యమకారిణి సోనాక్షి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో: ఏపీఓ పోతురాజు విజయ్, టెక్నికల్ అసిస్టెంట్స్ రజనీప్రియా, కె.దేవమని, ఎన్.వీరబాబు, సంగయ్య, రాష్ట్ర నాయకులు మహ్మద్ జలీల్ ఖాన్, జి.నాగేశ్వరరావు, ఈసీశంకర్, స్వీపర్స్ కె .లక్ష్మి, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- **మంగాపురం సర్పంచ్ ధీరావత్ అశోకరాణి.**

**నేలకొండపల్లి, ఆగస్టు1 ప్రజా జ్యోతి :** మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో "అంగన్వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలం లోని మంగాపురం తండాలో సర్పంచ్ దిరావత్ అశోక రాణి



కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు... తల్లిపాల ఎంతో శ్రేష్టమైనవి ' అన్నారు. పుట్టినప్పుడు నుండి ఆరు నెలలు తల్లిపాలు పిల్లలకు ఇతర ద్రవపదార్థాలు పట్టించకూడదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్యాం. అంగన్వాడీ టీచర్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## అకాడమీలు, ట్యూషన్ పాయింట్లలో ఇంటర్ ప్రవేశాలకు అనుమతి లేదు

- **డి ఐ ఈ ఓ కె. రవిబాబు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని మెడికల్ అకాడమీలు, ఐఐటీ, జేఈఈ మెయిన్స్ అకాడమీలు, ట్యూషన్ పాయింట్లలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు చేపట్టడానికి తెలంగాణ ఇంటర్ బోర్డు నుండి ఎలాంటి అనుమతులు లేవని ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్‌లో చేరాలనుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కేవలం తెలంగాణ ఇంటర్ బోర్డు నుండి అధికారిక అనుమతి పొందిన జూనియర్ కళాశాలల్లోనే అడ్మిషన్లు తీసుకోవాలని ఆయన సూచించారు. 2026–27 విద్యా సంవత్సరానికి గాను అనుమతులు పొందిన జూనియర్ కళాశాలల వివరాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ tgbie.cgg.gov.in లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ విద్యార్థి అయినా జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొంది, అకాడమీలు లేదా ట్యూషన్ పాయింట్లలో తరగతులకు హాజరవుతున్నట్లు తమ దృష్టికి వస్తే, సంబంధిత అడ్మిషన్ ఇచ్చిన జూనియర్ కళాశాలల యాజమాన్యాలపై విద్యాశాఖ పరంగా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

- ప్రధాన రహదారిని ఆక్రమించిన వాణిజ్య నిర్మాణాలు – ప్రజల ప్రాణాలతో చెలగాటమా?
- కాలువలపై ఫ్లోరింగ్.. నీటి ప్రవాహానికి అడ్డుకట్ట.. హామీలకే పరిమితమైన చర్యలు




# డ్రైనేజీలపై దుకాణాలు ఆర్అండ్‌బీ మౌనమా..?

**కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రైనేజీ కాలువలు క్రమంగా ఆక్రమణలకు గురవుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు నిర్మించిన కాలువలపై కొందరు దుకాణ యజమానులు శాశ్వత ఫ్లోరింగ్ వేసి, ఇనుప రేకులు, స్లాబ్‌లతో పూర్తిగా మూసివేశారని ఆరోపిస్తున్నారు. ఫలితంగా డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని వర్షం పడితే నీరు నిలిచిపోతోందని చెబుతున్నారు.**

● పాలేరు, ప్రజాజ్యోతి

### ♦ కాలువలే షాపులయ్యాయా..?

ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన డ్రైనేజీ కాలువలను వ్యాపార అవసరాలకు వినియోగించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాలువలపై నిర్మాణాలు చేసి వాటిని వ్యాపార స్థలాలుగా మార్చడం వల్ల ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ♦ లక్షల అడ్వాన్సులతో అద్దెల వ్యాపారం?

డ్రైనేజీలపై నిర్మించిన ఈ స్థలాలను కొందరు లక్షల రూపాయల అడ్వాన్స్‌లు తీసుకుని అద్దెకు ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను వ్యక్తిగత ఆదాయ వనరులుగా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

### ♦ వారం రోజుల్లో తొలగిస్తామన్న హామీ... సంవత్సరాలు గడిచినా

### చర్యలేవీ?

డ్రైనేజీ ఆక్రమణల విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) "వారం రోజుల్లో ఆక్రమణలు తొలగిస్తాం" అని హామీ ఇచ్చారని వారు పేర్కొంటున్నారు. అయితే ఆ హామీ ఇచ్చి నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఆక్రమణలు అలాగే ఉండటంతో అధికారుల పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "హామీలు మాత్రమే... చర్యలు ఎక్కడ?" అంటూ ప్రశ్నిస్తున్నారు.

### ● ఆర్అండ్‌బీ అధికారులు ఎందుకు మౌనం?

ప్రధాన రహదారి పరిధిలో జరుగుతున్న ఆక్రమణలపై చర్యలు తీసుకోవాల్సిన ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికీ సమర్థవంతమైన చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఫిర్యాదులు, గతంలో ఇచ్చిన హామీలు ఉన్నప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు.

### ♦ వర్షం వస్తే రోడ్డంతా చెరువే

డ్రైనేజీ కాలువలు మూసుకుపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోతుందని స్థానికులు చెబుతున్నారు. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్న వర్షానికే ప్రధాన రహదారి జలమయమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ♦ జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలి

ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీ కాలువలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం బొంతు సుమలత వేణు

- విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు, దుప్పట్లు పంపిణీ చేసిన సుమలత





**సత్తుపల్లి ఆగస్టు01(ప్రజా జ్యోతి)** విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో గల ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహములో లోని,విద్యార్థులకు స్థానిక వార్డు నాయకులు, వార్డెన్ తో కలిసి దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, మిస్ చార్జీలు డైట్ చార్జీలు డబల్ చేసి విద్యార్థులకు అందిస్తున్నానని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ మరియు గురుకుల వసతి గృహాల్లో (హాస్టళ్లలో) చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం దుప్పట్లు, పడక సామగ్రి, కాస్మోటిక్స్ , పాఠశాల విద్యా కానుక కింద అవసరమైన వస్తువులను ఉచితంగా పంపిణీ చేస్తోంది. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, హాస్టళ్ల నిర్వహణను మెరుగుపరుస్తోంది అని వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి కాంతారావు ,మల్లెల్లి అనిల్, కాసిన శ్రీను, వంశీ ,దాట్ల రాము మరియు హాస్టల్ వార్డెన్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 75 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష

- 74 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి 10 వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి
- ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ఆగస్ట్: 01(ప్రజా జ్యోతి)** ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు చేసిన 75 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులల్లో ఒకరికి ఏడు రోజుల జైలు శిక్ష, మరో 74 మంది వాహనదారులకు ఒక్కొరికి 10 వేల రూపాయల చొప్పున ఏడు లక్షల నలభై వేల రూపాయల జరిమానా విధిస్తూ స్పెషల్ మొబైల్ కోర్టు గౌరవ న్యాయమూర్తి శ్రీమతి బి. నాగలక్ష్మి తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బెల్లం సత్యనారాయణ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, సురక్షితమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## జేఏసీ చైర్మన్ మండల ఇజ్రాయేల్ కు ఘన సన్మానం

- సుబ్లేడ్ గ్రామానికి మరింత గుర్తింపు తీసుకురావాలి: రామసహాయం నరేష్ రెడ్డి..
- ప్రజా సేవలో మరింత రాణించాలని ఆకాంక్ష.
- సుబ్లేడ్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపు.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి ఆగస్టు 1:** ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మండల ఇజ్రాయేల్ కు జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ..మండల ఇజ్రాయేలు ప్రజా సేవలో మరింత ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సుబ్లేడ్ గ్రామానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుబ్లేడ్ సర్పంచ్ సంగబత్తుల సావిత్రి, సుమన్ రెడ్డి, రఘునాథపాలెం సర్పంచ్ గంటల చంద్రయ్య, మండల నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగన్న, వోర వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొని జేఏసీ చైర్మన్ మండల ఇజ్రాయేలుకు శుభాకాంక్షలు తెలిపారు.

# హస్నాబాద్‌లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- డెంగ్యూ వ్యాప్తి నివారణకు ప్రత్యేక చర్యలు..
- గ్రామ వీధుల్లో ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించిన సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి..



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి,ఆగస్టు 1:** వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మండలంలోని హస్నాబాద్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామంలోని అన్ని వీధులు, కాలనీలు, మురుగు కాలువలు, చెత్త పేరుకు పోయే ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల నివారణ కోసం విస్తృతంగా ఫాగింగ్ నిర్వహిస్తున్నారు.గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి స్వయంగా గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఎక్కడా చెత్త పేరుకు పోకుండా వెంటనే తొలగించాలని, మురుగు కాలువలను పూర్తిగా శుభ్రం చేయాలని, నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. గ్రామంలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టారు. దీంతో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామని గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, కుండీలు, డబ్బాలు, నీరు నిల్వ ఉండే పాత్రలు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ ఇంటి పరిసరాలను శుభ్రపరచాలని కోరారు.అదేవిధంగా జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతో హస్నాబాద్‌ను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆమె తెలిపారు.గ్రామస్థులు కూడా గ్రామపంచాయతీ చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలను అభినందిస్తూ, డెంగ్యూ నివారణలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే దోమల వ్యాప్తిని పూర్తిగా నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- ఏఐటీయూసీ జిల్లా 17వ మహాసభల కరపత్రాల ఆవిష్కరణ.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 1:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు కోరారు.శనివారం తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో బిల్డింగ్ వర్కర్స్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..106 ఏళ్ల చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమాలు చేపడుతూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలను బలోపేతం చేస్తోందని తెలిపారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయం, ఇతర సంక్షేమ పథకాలు అధికారుల నిర్లక్ష్యంతో అర్హులైన కార్మికులకు సకాలంలో అందడం లేదని విమర్శించారు. కార్మికుల దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, వారికి రావాల్సిన ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఈ నెల 23, 24 తేదీలలో సత్తుపల్లి పట్టణంలో నిర్వహించనున్న ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17వ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభల్లో సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు రంగయ్య, భూక్య శ్రావణ్, భూక్య శ్రీనివాస్, భూక్య వీరస్వామి, భూక్య ఆంజనేయులు,దారావత్ శ్రీను,గూడూరు వీరస్వామి, దంతాల యాకయ్య, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బచ్చోడు తండాలో వైద్య శిబిరం నిర్వహణ

- డెంగ్యూ బాధితురాలి ఇంటికి వెళ్లి వైద్యుల పరిశీలన.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి,ఆగస్టు 1:** మండలంలోని బచ్చోడు సబ్‌సెంటర్ పరిధిలోని బాచోడు తండాలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) మెడికల్ ఆఫీసర్ అర్జున్ గౌతమ్ ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలో డెంగ్యూ బారిన పడిన గుగులోత్ భద్రమ్మ (40) నివాసానికి వైద్య బృందం వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్లేట్‌లెట్ కౌంట్ 1,15,000 క్యూబిక్ మిల్లీమీటర్లుగా నమోదైందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమెకు ఎలాంటి ప్రమాదం లేదని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోందని పేర్కొన్నారుఈ సందర్భంగా గ్రామంలో డెంగ్యూ నివారణ చర్యలను పరిశీలించిన వైద్య బృందం, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించింది. జ్వరం, ఒళ్లునొప్పులు, తలనొప్పి వంటి డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి చికిత్స పొందాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారి బాలు,హెచ్ వి మాధవి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఉష, వివో ఏ ధరావత్ జయ, అంగన్వాడి టీచర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

## బచ్చోడు తండాలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన ఎంపీఓ షేక్ మీరా..

- డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశం.
- గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్యులకు కీలక సూచనలు.
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి ఆగస్టు 1:** మండలంలోని బచ్చోడు తండాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నేపథ్యంలో పారిశుద్ధ్య చర్యలను శనివారం ఎంపీఓ షేక్ మీరా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని వీధులు, డ్రైనేజీలు, నీటి నిల్వ ప్రాంతాలను తనిఖీ చేసి, ఎక్కడా మురుగునీరు లేదా వర్షపు నీరు నిల్వ ఉండకుండా వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం సుబ్లేడ్ తండా పరిధిలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించి వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. డెంగ్యూ లక్షణాలతో బాధపడుతున్న వారికి తక్షణమే వైద్య సేవలు అందించాలని, జ్వరాలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని సూచించారు. గ్రామంలో ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కుండీలు, టైర్లు, డబ్బాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం లేదా డెంగ్యూ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని కోరారు. డెంగ్యూ నియంత్రణలో అధికారులు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో కీలకమని పేర్కొంటూ, అందరూ సమన్వయంతో పనిచేస్తేనే వ్యాధి వ్యాప్తిని అరికట్టగలమని షేక్ మీరా తెలిపారు.గ్రామ సర్పంచ్ కుమారి బాలు,హెచ్ వి మాధవి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశా వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ కార్యదర్శి ఉష, వివో ఏ ధరావత్ జయ, అంగన్వాడి టీచర్ సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు

## విద్య వైద్యరంగ సమస్యలపై ఉద్యమించాలి

- సిపిఐఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు



**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రజాజ్యోతి :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యా వైద్యరంగ సమస్యలపై పార్టీ కార్యకర్తలు ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శనివారం నేలకొండపల్లిలోని పార్టీ కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు విద్య వైద్యరంగ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో కనీస సౌకర్యాలైన మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుద్ధ్య లోపం ప్రహరీ గోడలు లేకపోవడంతో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలతో తీవ్ర భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సబ్ సెంటర్లు, పశువుల ఆసుపత్రులలో అవసరమైన సిబ్బంది లేకపోవడం, కనీస సౌకర్యాలు విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మందుల కొరత, అవసరమైన పరికరాలు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ లో విద్యార్థులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ కార్యకర్తలు సర్వే నిర్వహించాలన్నారు. సర్వేలో వచ్చిన సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించాలన్నారు.సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన చేసి అధికారులపై ఒత్తిడి పెంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన విద్యుత్ సరళీకరణ విధానాలు, లేబర్ కోడ్లు, విబిజి రాంజీ ఇతర ప్రజా వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ రైతాంగం, కార్మికులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి , ఎడ్ల తిరుపతిరావు, పెద్దిరాజు నరసయ్య, డేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, బొడ్డు మధు, బలుసు ప్రమీల, శీలం అప్పారావు పాల్గొన్నారు.

# మణుగూరు డిప్ సైడ్ బొగ్గు సింగరేణికి కేటాయించాలని ధర్నా

- జి.ఎంకు వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి ఆగస్టు01(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్ బోర్డు చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ డా. బి.జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు , సత్తుపల్లి ఏరియా ఇంచార్జ్ రజాక్ సూచనల మేరకు , ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐఎన్టీయూసీ శ్రేణులతో కలిసి సత్తుపల్లి ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.యర్ సి.హెచ్.పి ,జె.వి.ఆర్ డిస్పెన్సరీ కార్మికులతో సత్తుపల్లి జి.ఎం కార్యాలయం ముందు మహాధర్నాను విజయవంతం చేశారు.సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకు , కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 4 నుండి 11 వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాక్ ల వేలంలో మణుగూరు డిప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణి సంస్థకు కేటాయించాలని, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్ , కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ , తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలి అని తెలంగాణ రాష్ట్రానికి కొంగు బంగారంగా ఉండే సింగరేణి , రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంగా ఉండే సింగరేణి సంస్థ అని 137 సంవత్సరాల అనుభవం , అధునాతన టెక్నాలజీతో బొగ్గు ఉత్పత్తి సాధిస్తున్న సింగరేణి సంస్థకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకే కేటాయించాలని ,తాడిచర్ల 2 బొగ్గు బ్లాక్ పూర్తిగా సింగరేణి సంస్థ ద్వారా మాత్రమే నడిపించాలని స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు సింగరేణి సంస్థ ద్వారా కల్పించడానికి వీలుగా ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు బ్లాక్ ల వేలంలో పాల్గొని కోయగూడెం బ్లాక్ , సత్తుపల్లి ఓసి 3 బ్లాక్ ప్రైవేట్ పారిశ్రామిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అలాట్మెంట్ చేయడం జరిగింది. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇలాంటి మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభం కానందున సింగరేణి సంస్థ అనుభవం ,సాంకేతిక సామర్థ్యం పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు బ్రాంచ్ సెక్రటరీ లు నాగ ప్రకాష్ , మురళికృష్ణ , బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షట్రక్ బాబు ,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్ , ట్రెజరర్ సుదర్శన్ ,ఆర్గనైజర్ సెక్రెటరీ నజీర్,యశ్వంత్ రెడ్డి, వేణునాథ్, పిట్ సెక్రెటరీ లు సీతారామరాజు ,షణ్ముఖ చారి , నాగేష్, నాగేశ్వరావు ముఖ్య నాయకులు కార్యకర్తలు , ఉద్యోగులు ,డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత



**కల్లూరు, ఆగస్టు 01 ప్రజా జ్యోతి** స్థానిక కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 15 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలతో పాటు పెనుబల్లి మండలంలోని వీఎం బంజర్, టేకులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో మొత్తం 750 స్టీల్ ప్లేట్లను శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీసుకునేందుకు ఈ ప్లేట్లను అందజేసినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మొత్తం 17 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కు స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు కమిటీ సభ్యులు ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతల సహకారంతో ప్లేట్లను అందించిన స్ఫూర్తి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశుభ్రత అలవాట్లను పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని తెలిపారు.

## అంగన్వాడి కు అవసరమైన వంట సామాగ్రి అందజేత



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** వేపకుంట్ల గ్రామంలో సర్పంచ్ రమాదేవి రాజా గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గ్రామ ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి సర్పంచ్ సొంత నిధులతో అంగన్వాడి టీచర్లకు చిన్నపిల్లలకు వంటకు కావాల్సిన పప్పు కుక్కర్, ఫ్లిప్ మ్యాట్ అందజేశారు. పౌష్టికఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి టీచర్, మహిళ సహాయక పొదుపు సంఘాలను గ్రామ దీపికలను అలాగే రేషన్ డీలర్ను గ్రామంలో ఉన్నటువంటి మౌలిక వసతులు గ్రామ సర్పంచ్ గ తెలుసుకొని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఉప స ర్పంచ్ అశ్విని, గ్రామ పెద్దలు రాజా,లేళ్ళ రాంబాబు, గ్రామ దీపిక లలిత, అంగన్వాడి టీచర్ సుమలత, నాగమణి, గ్రామసభ నిర్వహించడం జరిగింది పెద్దలు పాల్గొన్నారు.

## పువ్వాడ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి

**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండల కేంద్రం లో పువ్వాడ నగర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాలు మేరకు పువ్వాడ నగర్ గ్రామానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి అని గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి నూతనంగా మంజూరు అయినా 21 ఇండ్లకు సంబందించిన ధ్రువ పత్రాలను సర్పంచ్ షేక్ సిద్దిక్,కార్యదర్శి మహేష్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ సిద్దిక్, మాట్లాడుతూ గ్రామం లో అర్హులందరికి ఇండ్లు మంజూరు చేస్తామని గుడిసె లేని పువ్వాడ నగర్ ను నిర్మించడమే మా ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆదురి రాణి, వార్డ్ సభ్యులు సూరబోయిన రజిత, మద్దిరాల శ్రీదేవి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న కూరపాటి కిషోర్



**చింతకాని ఆగస్టు 01 ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో షేక్ చిన్న అస్సాన్–పిరాంబి దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ శనివారం ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ పేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్న నాగయ్య, తోములూరి ముత్తయ్య, చావా అచ్చయ్య, పోనాటి పెద్ద కృష్ణారావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతి



**కారేపల్లి, ఆగస్టు1, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రా మంలో శనివారం విద్యుత్తు షాకుతో మహిళా రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన వద్దే ఉమా(45) తన భర్త రమేష్ తో కలిసి గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమిలో పనులు చేసేందుకు వెళ్లింది. మధ్యాహ్న సమయంలో భర్త భోజనానికి ఇంటికి వెళ్లాడు. అక్కడే ఉన్న ఉమా వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా విద్యుత్ మోటార్ వైరు తగిలిందిది. ఈ ప్రమాదంలో కరెంట్ షాక్ కు గురైన ఉమా బావిలో పడింది. భోజనానికి ఇంటికి వెళ్లి తిరిగి వచ్చిన రమేష్ కు తన భార్య ఉమ ఎంతసేపటికి కనిపించలేదు. దీంతో బావిలో చూడగా మృతి చెంది నీళ్లలో తేలాడుతూ కనిపించింది. స్థానికులు, బంధువుల సహాయంతో మృతదేహాన్ని బావిలో నుండి వెలికి తీశారు. ఉమాకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన మహిళ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## నేడు శాకాంబరి అమ్మగా కోట మైసమ్మ తల్లి

- ట్రస్ట్ చైర్మన్ పట్టాభి, ఈవో కె. వెంకటయ్య.



**కారేపల్లి, ఆగస్టు1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోట మైసమ్మ అమ్మవారు నేడు ఆదివారం శాఖంబరిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభిరామారావు, ఈఓ,కే .వెంకటయ్య, శనివారం ఒక ప్రకటన తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి యొక్క ఒక అవతారం. భూమిపై కరువు, ఆహార కొరత ఏర్పడినప్పుడు జీవులను రక్షించడానికి దుర్గాదేవి శాకాంబరిగా రూపాన్ని ధరించింది. ఆమె పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ఆకుకూరలు సమస్త వృక్షసంపదకు అధిష్ఠాన దేవత. శాకాంబరి దేవి అనుగ్రహం వల్లే భూమిపై ఆహారం, నీరు సమృద్ధిగా లభిస్తున్నాయని విశ్వసిస్తారు. అందుకే శాకాంబరి నవరాత్రుల్లో అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాధిస్తారు. శాకాంబరి దేవి బనశంకరి దేవి, వనదేవి, శంకరి, శతాక్షి దేవి వంటి అనేక నామాలతో ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శాకాంబరి రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు పేర్కొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో "అంగన్వాడీ కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలం లోని రాయగూడెం లో సర్పంచ్ బో యిన వేణు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ పార్వతీ మాట్లాడారు... తల్లిపాల ఎంతో శ్రేష్టమైనవి ' అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్యాం. అంగన్వాడీ టీచర్, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని కోనాయిగూడెం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా సీవో ప్రసాద్ ఉద్యోగానికి రాజీనామా



**సత్తుపల్లి ఆగస్టు01(ప్రజా జ్యోతి)**మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సి.ఓ గత కొన్ని సంవత్సరాల నుంచి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శనివారం ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్ హాజరైనారు. అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా సి ఓ బాధ్యత తో విధులు నిర్వహించేవారనీ, ఆయన సేవలు మరువ లేనివి అని, ఆయన రాజీనామా చేయటం పట్ల బాధగా ఉందినీ, భవిష్యత్తులో అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరినారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, కమిషనర్ నరసింహ, మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్ ఐ పులి దిలీప్ కుమార్, సీనియర్ అకౌంటెంట్ యనమల సుజాత, జూనియర్ అకౌంటెంట్ జరీనా, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది ఉన్నారు.

## పంచాయతీని అపరిశుభ్రతకు పాల్పడితే పక్కాగా జరిమానా

- సెప్టిక్ ట్యాంకు రూ..1500 జరిమానా విధించిన పాలకవర్గం





**సత్తుపల్లి ఆగస్టు01(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కొత్తూరు గ్రామపంచాయతీలో వేంసూర్ రోడ్డు లో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను అనుమతి లేకుండా, కాళీ చేస్తుండటంతో , సెక్రటరీ పద్మ సెప్టిక్ ట్యాంకు కు.రూ.1500రూపాయల ఫైన్ విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గ్రామపంచాయతీ మన పరిశుభ్రత,మన బాధ్యత అనే నినాదంతో పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుతున్నామని, ఎవరైనా అపరిశుభ్రతకు పాల్పడితే పక్కాగా జరిమానా విధిస్తామని, పంచాయతీలో ఎక్కడైనా చెత్త వేసినా ఊరుకునేది లేదని, పంచాయతీ పరిశుభ్రత, ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని తెలియజేశారు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం సూపర్వైజర్ సుజాత

**కల్లూరు, ఆగస్టు 01: ప్రజా జ్యోతి** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గోపాల దేవబోయినపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సెక్టార్ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుబాలు పట్టించడం ఎంతో అవసరమని తెలిపారు ముర్రుపాలలో అధిక పోషక విలువలు ఉండటంతో పాటు తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తాయని శిశువును అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు సంపూర్ణ ఆహారమని సూచించారు. అనంతరం గ్రామ పోషణ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి గర్భిణీలు బాలింతలు చిన్నారులకు ఆరోగ్య పరీక్షల నిర్వహించారు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష ఉపాధ్యాయురాలు నవ్య ఏఎన్ఎం కుసుమకుమారి అంగన్వాడీ టీచర్లు జ్యోతి ఆశా కార్యకర్తలు సైదమ్మ కృష్ణవేణి తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.



# మండలంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం





**కారేపల్లి, ఆగస్టు1, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గాంధీ నగర్, కోమట్ల గూడెం, వాటి మీది గుంపు అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం సూపర్వైజర్లు టీ. గీత బాయ్ , రమణ ల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ప్రసవించిన గంటలోపు వచ్చే పాలు ముర్రుపాలు అంటారు. ఈ పాలు లేత పసుపు రంగు ఉంటాయి వీటిలో రోగ నిరోధక శక్తి ఉంటుంది కాబట్టి ప్రసన్నమైన గంటలోపు ముర్రుపాలు త్రాగించాలి, తల్లిపాలు ఇవ్వటం వల్ల పిల్లలలు ఆరోగ్యం గా ఉంటారు , గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గురించి గర్భిణీగా ఉన్నప్పుడు మంచి ఆహారం తినడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడతారు అదేవిధంగా పుట్టిన తర్వాత తల్లిపాలు సమృద్ధిగా ఉంటాయి అన్ని పోషకాహారాలు పాల ద్వారా పిల్లలకి అందుతాయి,మంచి ఆహారం తినాలని తల్లులకి అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లలకు పుట్టినప్పటి నుండి ఎలాంటి వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలని తల్లులకు పలు సూచనలు, సలహాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం టీ . తులసి,అంగన్వాడీ టీచర్లు జి ప్రేమలత,జి.పుష్పలీల, ఆశా వర్కర్ జి. సావిత్రి, పల్లె దవాఖాన డాక్టర్ సిహెచ్ కళ్యాణి, ఏఎన్ఎం బి.ఉష , అంగన్వాడీ టీచర్స్ బి. రజిని,కుమారి, ఎం. అమృతమ్మ,ఆశా కార్యకర్త బి. పద్మ, టి. ఈశ్వరమ్మ, తల్లులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**కారేపల్లి, ఆగస్టు 01, ప్రజా జ్యోతి:**ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సింగరేణి మండలం, వెంకటీయ్య తండాలో ఉన్న గిద్దవారిగూడెం టు అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ జర్పుల శాంతి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం ఎంతో అవసరమని, పుట్టిన తొలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె సూచించారు. తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు ఉండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు శిశువుకు తొలి ఆహారం, తొలి టీకా, ప్రకృతి ప్రసాదించిన అమృతమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తల్లులు తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకోవాలని, శిశువుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలని శాంతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా TJS పార్టీ నూతన అధ్యక్షుడు మదాసు శ్రీనివాస్ రావు



**నేలకొండపల్లి, 1 ప్రజా జ్యోతి:** తెలంగాణ జనసమితి (TJS) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నన్ను ఎంపిక చేసినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ (MLC) రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు పల్లె వినయ్ కుమార్ గౌడ్, గోపగాని శంకరరావు జంట నగరాల అధ్యక్షులు మేకపోతుల నర్సయ్య మరియుమండల నాయకులు మేకల వెంకటేశ్వర్లు మందలి వెంకటేశ్వరావు తీగ రాములు బోయిన రామనాథం గూగులోత్ ఆంజనేయులు కర్లపూడి కొట్టయ్య .నాగమణి పత్రికాముఖంగ మరియు పార్టీ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచిన నమ్మకంతో పాటు జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలియజేస్తున్నాను. పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రతి గడపకూ చేర్చడానికి నా వంతు పూర్తి కృషి చేస్తాను. ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వర్తించడంలో జిల్లాలోని ప్రతి కార్యకర్త, నాయకులు సహకరించాలని కోరుతున్నాను. మీ ప్రియతమైనా ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడు మదాసు శ్రీనివాస్ రావు.

## తల్లిపాలే శిశువుకు తొలి అమృతాహారం సర్పంచ్ తాళ్ళూరి స్వప్న



**చింతకాని ఆగస్టు 01ప్రజా జ్యోతి :**జగన్నాధపురంలోని అంగన్‌వాడీ కేంద్రం లో ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ తాళ్ళూరి స్వప్న హాజరై వారు మాట్లాడుతూ. గర్భిణులు, బాలింతలు,చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. అనంతరం ఏఎన్ఎం రజిని మాట్లాడుతూ..జననం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం,తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే అందించడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. అనంతరం రెండేళ్ల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాల వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు చిన్నారుల్లో పోషకాహార లోపం, అంటువ్యాధుల బారిన పడే అవకాశాలు తగ్గుతాయని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కాశీమల వెంకమ్మ,ఆశా బందెల అరుణ, ఆయా యరామల పద్మ, సిబ్బంది,గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## సర్ విజయవంతంగా ముగిసిన మ్యాపింగ్

- తహశీల్దార్ పి.రాంప్రసాద్.




**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రజా జ్యోతి :**ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్ తెలిపారు. శనివారం తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... జిల్లాలోనే మొదటగా పూర్తి చేసి మండలం నిలిచిందన్నారు. మండలం లోని మొత్తం 32 గ్రామ పంచాయతీలలో కార్యక్రమం పూర్తి చేసినట్లు తెలిపారు. 233 పోలింగ్ స్టేషన్ నుంచి 291 పోలింగ్ స్టేషన్ వరకు నూరు శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం ఓట్లు 49,395 ఓట్లు ఉండగా...మ్యాపింగ్ తరువాత 47,069 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. 2,326 ఓట్లు డెత్, షిఫ్టింగ్, డబుల్ ' ఓట్లు ఇతరత్రా వాటిని తొలిగించినట్లు తెలిపారు. కార్యక్రమం ప్రారంభం నుంచి ముగిసే వరకు బీఎల్వో లు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. అందుకు సహకరించిన బీఎల్ఎ లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలం గడువు కంటే ముందుగా పూర్తి చేసి ఆదర్శంగా నిలిపిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు తదితరులు పాల్గొన్నారు.

# క్షణిక ఆవేశానికి వెళ్ళకండి..
# జీవితాలు బుగ్గిపాలు చేసుకోమాకండి

- జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు




**సత్తుపల్లి ఆగస్టు01(ప్రజా జ్యోతి)** క్షణిక ఆవేశానికి పోయి, జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని సబ్ జైల్ నందు మండల లీగల సర్వీస్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును సబ్ జైల్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సబ్ జైలును పరిశీలించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షణిక ఆవేశంతో తప్పులు చేసి జైలుకు రావద్దని, మంచి ఆలోచనతో నేరం చేయకుండా ఉండాలని, సమాజంలో మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకోవాలని, బాధ్యతగా జీవించాలని,చట్టాలపై వివరించారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి చట్టాలను తెలుసుకుంటే,నేరాలను అదుపులో ఉంచుకోవచ్చు అని వివరించారు. ఖైదీలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే న్యాయ సహాయం కోసం సహకరిస్తామని, లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్కే మీరా ఖాసిం సాహెబ్ మాట్లాడుతూ,నేరాలు చేసి జైలు పాలు కావడం వలన కుటుంబ సభ్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఇంట్లో ఆర్థిక సమస్యలు పెరుగుతాయని,ప్రతి ఒక్క విషయంపై అవగాహన కలిగి ఉంటే తప్పు చేయరని క్షుణ్ణంగా వివరించారు. లీగల్ ఎయిర్ కౌన్సిల్ మారేశ్వరరావు, జె.వి నరేంద్ర ,వెంకట్రావు, సబ్ జైల్ సూపరిండెంట్ కుటుంబరావు, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది, ఖైదీలు ఉన్నారు.

## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి



**చింతకాని ఆగస్టు1(ప్రజా జ్యోతి)** బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత త్వరగా ముర్రుపాలు పట్టించాలని చింతకాని సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. చింతకాని మండల పరిధిలోని కోదుమూరు 1,2 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అంగన్వాడి టీచర్లు గౌస్య బేగం ,అచ్చమాంబ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో సంధ్యారాణి మాట్లాడుతూ ముర్రుపాలు తాగిన పిల్లల్లో చురుకుదనంతోపాటు ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణీగా గుర్తించిన దగ్గర్నుంచి అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆరోగ్య శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీ అవ్వాలని సూచించారు. సర్పంచ్ నాగరాణి ,ఉపసర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేష్, ఆయా రమాదేవి,ఆశా వర్కర్లు రేణుక, వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ నవీన్ కుమార్




**చింతకాని ఆగస్టు 01 ప్రజా జ్యోతి :** మండలం నాగిలిగొండ గ్రామంలో చర్చ్ ఆఫ్ గాడ్ పాస్టర్. ఎల్డర్ డేవిడ్ రాజు సహకారంతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించినారు..ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి అని ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు వంటి పోషకాహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి అని ఉప్పు, చక్కెర, నూనె పదార్థాలను వీలైనంత వరకు తగ్గించి,బీపీ, షుగర్ వంటి సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుని, వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడాలి అని సూచనలు చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక దైవజనులు ఎల్డర్. డేవిడ్ రాజ్, డాక్టర్ నవీన్ కుమార్, హాస్పటల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఐటీఐ, ఏటీసీ విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్,ప్లేస్‌మెంట్ జాబ్ మేళా

- ప్రిన్సిపాల్ సక్రు
- ఆగస్టు 6న ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీ,టేకులపల్లిలో నిర్వహణ
- ఖమ్మం, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమల భాగస్వామ్యం
- అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఐటీఐ,అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ),టేకులపల్లి, ఖమ్మం ఆధ్వర్యంలో ఐటీఐ, ఏటీసీ విద్యార్థుల కోసం 100 శాతం అప్రెంటిస్‌షిప్,ప్లేస్‌మెంట్ జాబ్ మేళాను ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ,ఏటీసీ, టేకులపల్లి ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీ ప్రిన్సిపాల్ జి. సక్రు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఖమ్మం,హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పరిశ్రమలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్‌షిప్‌తో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు.ఐటీఐ, ఏటీసీలో అర్హత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.జాబ్ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ జి. రవి (టి.ఓ.), ఖమ్మంను 9989637594 నంబర్‌లో సంప్రదించాలని ఆ ప్రకటనలో సూచించారు.

## పాపటపల్లి గ్రామంలో మత్స్యకారుల సహకార సంఘం ఏకగ్రీవం ఎన్నిక



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన పాలకవర్గ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కమిటీని ఎలక్షన్ కమిషన్ ఎన్నికల అధికారి కపర్తి కిషోర్, అసిస్టెంట్ రిజిస్టర్ ఆధ్వర్యంలో ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. ఈ ఎన్నికల్లో పిట్టల కొండయ్య అధ్యక్షుడిగా, దంతాల మల్లయ్య ఉపాధ్యక్షుడిగా, పోయిల బోయిన వెంకట్రామయ్య, కార్యదర్శిగా మరో 6 మంది తో పాటు డైరెక్టర్లు ఆవుల మదన్ మోహన్ ,గోగల సర్వయ్య, జోల అప్పారావు, తోట నారాయణ, పోతన బోయిన జగ్గయ్య, రేగూరి ఉపేందర్, ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు పిట్టల కొండయ్య మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమం, మత్స్యకారుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని, సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు

## పేదలకు ఇళ్ల పట్టాలు కోసం

- సామాజిక కార్యకర్త సోనాక్షి పోరాటం
- ఇవ్వకుంటే ఎస్టీ కమీషన్ కు వెళ్తా






**వేంసూరు ఆగష్టు 1 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో గల చౌడవరం తండాలో సామాజిక యువ ఉద్యమకారిణి వడిత్యా సోనాక్షి గడప గడపకు తిరిగి సమస్యలపై సర్వే చేశారు.అక్కడ నివసిస్తున్న 70 కుటుంబాలకు చెందిన మైదాన ప్రాంత గిరిజన పేదలకు ఇండ్ల పట్టాలు లేవని మా తండా పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించండి తహశీల్దార్ సారు అంటూ శనివారం సామాజిక యువ ఉద్యమకారిణి వడిత్యా సోనాక్షి వేంసూరు తహశీల్దార్ జె.మాణిక్ రావు కు వినతిపత్రాన్ని ఇచ్చారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గతంలో పాలకులు తమ తండాలో ఇండ్ల పట్టాలు ఇచ్చారని అట్టి స్థలాలలో కాలక్రమేనా గూడు లేని గిరిజన పేదలు ఇండ్లు నిర్మించుకొని ఉంటున్నారని ప్రస్తుతం నివాసం ఉంటున్న అట్టి పేదలకు ఇళ్ల పట్టాలు,హక్కుపత్రాలు ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.అంతే కాకుండా కల్లూరు సబ్ కలెక్టర్ కు,జిల్లా కలక్టర్ కు, వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.అప్పటికి పట్టాలు, హక్కుపత్రాలు ఇవ్వకుంటే హైదరాబాద్ లోని సీసీఎల్ఏ ను,ఎస్టీ కమీషన్ ను సంప్రదిస్తామని స్పష్టం చేశారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లకు అభినందనలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏ ఐ సి సి ఆదేశానుసారం టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు సంబంధిత శాసనసభ సభ్యుల ఆమోదంతో నియమించబడిన బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ 24-06-2026 మొదలైన నాటి నుండి సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేశారని జిల్లాలో మొత్తం1460 బూత్ లకు ఈనాటికి 677 బూత్ లలో 100 శాతం,544 బూత్ లలో 95 శాతం,158 బూత్ లలో 90 శాతం నమోదు పూర్తి అయిందని క్షేత్ర స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్లకు, బూత్ లెవెల్ సూపర్ వైజర్ లకు,నాయకులకు అధికారులతో సమన్వయంతో పనిచేసిన అందరికి కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు.అదే విధంగా మధిర నియోజకవర్గ శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,పాలేరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతాభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.అదే విధంగా ఆగష్టు 10వ తేదీ వరకు గడువు పెంచినందున అన్ని బూత్ లలో 100 శాతం పూర్తి చేయాలని బూత్ లెవెల్ ఏజెంట్లను, బూత్ లెవెల్ సూపర్ వైజర్,నాయకులను కోరారు.